# సులువాయి గ్రామంలో ఎమ్మార్పీఎస్ "గో టు విలేజ్" కార్యక్రమం..!




, హోళగుంద శివసూర్య న్యూస్ జూన్ 7,:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు చేపట్టిన సామాజిక చైతన్య కార్యక్రమం "గో టు విలేజ్" ఆదివారం హొళగుంద మండలం సులువాయి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం హోళగుంద మండల ఎమ్మార్పీఎస్




అధ్యక్షులు కెంచప్ప మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు దేవప్ప మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా కమిటీ సభ్యులు పకీరప్ప, పంచగుండిగ వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ విద్యార్థులు ఉన్నత విద్యను లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలని, ముఖ్యంగా డాక్టర్, ఇంజినీరింగ్ మరియు ఇతర వృత్తి విద్యా రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. "చెప్పులు కుట్టిన చేతులే చరిత్రను సృష్టించాలి" అనే సంకల్పంతో విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తు అని, చదువును నాశనం చేసే మొబైల్ ఫోన్ వ్యసనానికి దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే చిన్న చిన్న విభేదాలతో విడిపోయి జీవిస్తున్న మాదిగ కుటుంబాలు ఐక్యత అనే ఆయుధంతో ముందుకు సాగాలని, పిల్లల విద్యాభివృద్ధి మరియు పెద్దల ఐక్యతతోనే సమాజం బలపడుతుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు తీసుకునే సామాజిక ఉద్యమ నిర్ణయాలకు గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు ఏకమై మద్దతుగా నిలవాలని కోరారు. అట్టడుగు వర్గాల గుర్తింపు, గౌరవం కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం చరిత్రాత్మకమైందని, దళితులు మరియు దళిత క్రైస్తవుల హక్కుల సాధనలో మందకృష్ణ మాదిగ గారి సేవలు విశేషమని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి సామాజిక గౌరవం, గుర్తింపు పొందాలని, చదువే సామాజిక పురోగతికి మార్గమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు నాగరకన్వీ వెంకటేష్, తిక్కన్న, పెద్ద కెంచప్ప, కాంత, గిరప్ప, గజ్జహల్లి గ్రామ అధ్యక్షుడు రంగప్ప, గ్రామ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు ఉలగప్ప, చిన్న ఈరన్న, నాగప్ప, రామప్ప, యువకులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రాలయం కిటకిట.. రాఘవేంద్ర సన్నిధికి పోటెత్తిన భక్తజనం



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 7: శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శని, ఆదివారాలతో కూడిన వీకెండ్ సెలవులు కలిసిరావడంతో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.దర్శనానికి



సుమారు 3 గంటల సమయం పడుతుండగా, ప్రత్యేక పూజలు, సేవలకు భక్తులు బారులు తీరారు. తుంగభద్ర నది స్నానాలు, హారతి కార్యక్రమాలకు భక్తజనం పోటెత్తారు. మఠం పరిసరాలు, అన్నదాన సత్రం, వసతి గృహాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.పీఠాధిపతి శ్రీ శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మఠం యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మఠం మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అదనపు క్యూలైన్లు, తాగునీటి సదుపాయం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు సీఐ దస్తగిరి బాబు ఎస్సై మల్లికార్జున మఠం పిఆర్ఓ ఐపీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించారు.భక్తుల రద్దీతో స్థానిక వ్యాపారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. లాడ్జీలు, హోటల్స్, పూజా సామగ్రి దుకాణాలు భక్తులతో కళకళలాడుతున్నాయి.

# మండల కార్యాలయంలో ప్రైవేట్ వాహనాల పార్కింగ్.. నిబంధనలకు తూట్లు



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 7: 7:మంత్రాలయం మండల మెజిస్ట్రేట్ కార్యాలయ ఆవరణం ప్రైవేట్ లాడ్జీల వాహనాలతో నిండిపోతోంది. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ పెరగడంతో స్థానిక లాడ్జీలు, హోటళ్లకు వచ్చే వాహనాలను ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ఇష్టానుసారంగా నిలిపేస్తున్నారు.పట్టణంలోని పలు ప్రైవేట్ లాడ్జీలకు సొంత పార్కింగ్ స్థలం లేకపోవడంతో నిర్వాహకులు భక్తుల కార్లు, ట్రావెల్ బస్సులను నేరుగా తహసీల్దార్ కార్యాలయంలోకి పంపిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు కార్యాలయ ఆవరణంలోనే వందలాది వాహనాలు నిలిచి ఉంటున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేట్ వాహనాల పార్కింగ్ పూర్తిగా నిషేధమని, ఇది నిబంధనల ఉల్లంఘనేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని వాణిజ్య అవసరాలకు వినియోగించుకోవడం సరికాదని, లాడ్జీ యజమానులు కావాలనే నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. కార్యాలయ సమయంలో రెవెన్యూ సిబ్బంది వాహనాలు నిలిపేందుకు కూడా స్థలం లేకుండా పోతోందని వాపోతున్నారు.ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు చెబుతున్నారు. భక్తుల రద్దీని అడ్డుపెట్టుకుని ప్రైవేట్ లాడ్జీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయ ఆవరణలో వాహనాల పార్కింగ్‌ను నిషేధించాలని, నిబంధనలు ఉల్లంఘించే లాడ్జీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రైవేట్ వాహనాల దందా.. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 7:మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కేంద్రంగా మారిపోయింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రైవేట్ వాహనాలు నిలపడం పూర్తిగా నిషేధం. అయినప్పటికీ నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రైవేట్ ట్రావెల్స్, కార్లు, ఆటోలు బస్టాండ్‌లో ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తున్నారు.శని, ఆదివారాల్లో రాఘవేంద్ర స్వామి దర్శనానికి భక్తుల రద్దీ పెరగడంతో సమస్య మరింత జటిలమైంది. బస్టాండ్‌లోకి వచ్చే ఆర్టీసీ బస్సులకు ప్లాట్‌ఫాంల వద్ద నిలిపేందుకు స్థలం లేకుండా పోయింది. దీంతో బస్సులు బస్టాండ్ బయటే రోడ్డుపై నిలిపివేయాల్సి వస్తోంది. ఫలితంగా బస్టాండ్ నుంచి రాఘవేంద్ర స్వామి కూడలి వరకు దాదాపు కిలోమీటరు మేర భారీగా ట్రాఫిక్ స్తంభించింది.బస్సులు నిలిపే స్థలం కోసం ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనదారుల మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. కొందరు డ్రైవర్లు ఒకరిపై ఒకరు దురుసుగా ప్రవర్తించడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ట్రాఫిక్ జామ్‌తో భక్తులు, స్థానికులు, పాదచారులు గంటల తరబడి ఇబ్బందులు పడ్డారు. వృద్ధులు, మహిళలు ఎండలో నిలబడలేక అవస్థలు పడ్డారు.



## నిబంధనలు ఏం చెబుతున్నాయి?

ఆర్టీసీ నిబంధనల ప్రకారం బస్టాండ్ ప్రాంగణం పూర్తిగా ఆర్టీసీ బస్సుల రాకపోకలు, ప్రయాణికుల కోసమే కేటాయించబడింది. ప్రైవేట్ వాహనాలు, ట్రావెల్ బస్సులు, టాక్సీలు బస్టాండ్‌లోకి ప్రవేశించడం, పార్కింగ్ చేయడం నేరం. ఉల్లంఘించిన వారిపై జరిమానా విధించే అధికారం డిపో మేనేజర్‌కు ఉంది. అయినా ఇక్కడ నిబంధనలు అమలు కావడం లేదు.స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ లాడ్జీలు, ట్రావెల్స్ నిర్వాహకులు కావాలనే తమ వాహనాలను బస్టాండ్‌లో నిలుపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు మొద్దు నిద్ర వీడి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్ గేట్ల వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసి ప్రైవేట్ వాహనాలను అడ్డుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు విధించాలని కోరుతున్నారు.

# శ్రీ మఠంలో రాఘవేంద్ర మహాత్మే సీరియల్ నటుడు



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 7:కన్నడలో ప్రసారమైన 'రాఘవేంద్ర మహాత్మే' సీరియల్‌లో రాఘవేంద్ర స్వామి పాత్ర పోషించిన నటుడు మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠాన్ని దర్శించుకున్నారు. ఆయనకు మఠం అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. స్వామివారి పాత్ర పోషించిన తర్వాత మొదటిసారి మూల బృందావనాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని నటుడు తెలిపారు.

# గ్రంథాలయంలో 32 రోజుల వేసవి విజ్ఞాన శిబిరం విజయవంతం



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 7:మంత్రాలయం శాఖ గ్రంథాలయంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన 32 రోజుల వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. గ్రంథాలయాధికారి వసంత లక్ష్మి చొరవతో 28 ఏప్రిల్ 2026 నుంచి జూన్ 7 వరకు ఈ శిబిరం విజయవంతంగా కొనసాగింది.ముగింపు వేడుకలకు మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ కరీం ముఖ్య అతిథిగా హాజరై శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్న 20 మంది చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ శిబిరంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పుస్తక పఠనంతో పాటు యోగా, స్పోకెన్ ఇంగ్లిష్, చెస్, డ్యాన్స్ వంటి పలు అంశాలపై నిపుణులైన శిక్షకులచే ప్రత్యేక తరగతులు నిర్వహించారు.శిబిరం చివరి రోజున విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ప్రదానం చేశారు. వేసవి సెలవులను టీవీ, ఫోన్లకు పరిమితం చేయకుండా విజ్ఞానం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకునేలా ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడిందని ఎంఈఓ అబ్దుల్ కరీం కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహించాలని, గ్రంథాలయాలను విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దాలని గ్రంథాలయాధికారి వసంత లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రంథాలయ సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మద్యం తాగి బండి నడిపితే జైలుకే మంత్రాలయంలో పోలీసుల హెచ్చరిక





మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 7:సీఐ దస్తగిరి సూచనల మేరకు మంత్రాలయం ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, కుటుంబాలకు కలిగే నష్టం గురించి వాహనదారులకు ఎస్సై మల్లికార్జున కౌన్సెలింగ్ ఇచ్చారు. "మద్యం తాగి బండి నడిపితే మీ ప్రాణాలకే కాదు, ఎదుటి వారి ప్రాణాలకూ ముప్పు. జైలు శిక్ష, భారీ జరిమానాలు తప్పవు" అని హెచ్చరించారు. అదేవిధంగా వాహనాల తనిఖీలు చేపట్టి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారికీ కౌన్సెలింగ్ ఇచ్చి చలాన్లు వేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై మల్లికార్జున సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడిగా మళ్లీ ఏకగ్రీవంగా చక్రవర్తి చార్యులు ఎన్నుకున్న అర్చకులు



గద్వాల, శివసూర్య జూన్ 7 : జోగులాంబ గద్వాల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న చక్రవర్తి చార్యులను మరోసారి ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జిలుగా శేఖర్, తిరుమలేష్, శ్రవణ్, శివ, ఆంజనేయులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ తనపై మరోసారి నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన అర్చక సంఘ సభ్యులకు, మండల ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు శుభాభివందనాలు తెలిపారు.అనంతరం "శ్రీరామ జయరామ జయ జయ రామ" నామస్మరణతో మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయానికి భజనతో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి శుభాశీస్సులు స్వీకరించిన అనంతరం అర్చక సంఘ బలోపేతానికి, అర్చకుల సంక్షేమానికి, సనాతన ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులై పనిచేస్తామని చక్రవర్తి చార్యులు తెలిపారు.సంఘ ఐక్యత, అర్చకుల అభ్యున్నతి, ఆలయాల అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. "సనాతన ధర్మ రక్షణే మన ప్రధాన లక్ష్యం" అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మల్దకల్‌లో మన గుడి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



మల్దకల్, శివసూర్య, జూన్ 7: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన మన గుడి కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక విలువలు, హిందూ సమాజ ఐక్యత మరియు ఆలయాల ప్రాముఖ్యత గురించి భక్తులకు వివరించారు. ఆలయాలు ధర్మ ప్రచార కేంద్రాలుగా నిలవాలని, ప్రతి ఒక్కరూ ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం సభ్యులు, వివిధ మండలాల ఇన్‌చార్జులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చక్రవర్తి చార్యులు పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పెద్ద దేవాలయ దర్శనంలో డి.డి.ఎన్.ఎస్ అర్చకులకు శీఘ్ర దర్శనం -- చక్రవర్తి చార్యులు



జోగులాంబ, శివసూర్య, జూన్ 7: తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రధాన దేవాలయాలకు దర్శనార్థం వెళ్లే ధూప దీప నైవేద్య (డి.డి.ఎన్.) అర్చకులకు శీఘ్ర దర్శనం కల్పించేలా ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమని జోగులాంబ గద్వాల జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మరియు రాష్ట్ర సంఘం నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించి, గౌరవప్రదమైన వేతన వ్యవస్థను అమలు చేయాలని ఆయన కోరారు. ప్రతి అర్చకుడికి నెలకు కనీసం రూ.25 వేల వేతనం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు విజ్ఞప్తి చేశారు.అర్చకుల సేవలను గుర్తించి వారి ఆర్థిక, సామాజిక భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టడం ద్వారా ఆలయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మల్దకల్‌లో మన గుడి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



మల్దకల్, శివసూర్య, జూన్ 7: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన మన గుడి కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక విలువలు, హిందూ సమాజ ఐక్యత మరియు ఆలయాల ప్రాముఖ్యత గురించి భక్తులకు వివరించారు. ఆలయాలు ధర్మ ప్రచార కేంద్రాలుగా నిలవాలని, ప్రతి ఒక్కరూ ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం సభ్యులు, వివిధ మండలాల ఇన్‌చార్జులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చక్రవర్తి చార్యులు పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ



గద్వాల, శివసూర్య, జూన్ 7: జోగులాంబ గద్వాల జిల్లాలో భక్తులు ప్రతినిత్యం హిందూ గృహాలలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, నిర్వహిస్తున్నట్లు వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలియజేశారు.మణిద్వీప వర్ణన, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలను నిర్వహిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామనీ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధార్మిక కార్యక్రమాల ద్వారా భక్తి భావం పెంపొందడమే కాకుండా సమాజంలో ఐకమత్యం, సత్సంబంధాలు మరింత బలపడతాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామూహిక పారాయణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి సనాతన ధర్మ ప్రచారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని విష్ణు సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన, హనుమాన్ చాలీసా పారాయణాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ ఆంజనేయులు శంకర్ వీరేష్ భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి బండి నడిపితే జైలుకే మంత్రాలయం ఎస్సై మల్లికార్జున హెచ్చరిక



శివ సూర్య ప్రతినిధి, మంత్రాలయం, జూన్ 7:సీఐ దస్తగిరి సూచనల మేరకు మంత్రాలయం ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, కుటుంబాలకు కలిగే నష్టం గురించి వాహనదారులకు ఎస్సై మల్లికార్జున కౌన్సెలింగ్ ఇచ్చారు. "మద్యం తాగి బండి నడిపితే మీ ప్రాణాలకే కాదు, ఎదుటి వారి ప్రాణాలకూ ముప్పు. జైలు శిక్ష, భారీ జరిమానాలు తప్పవు" అని హెచ్చరించారు. అదేవిధంగా వాహనాల



తనిఖీలు చేపట్టి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారికీ కౌన్సెలింగ్ ఇచ్చి చలాన్లు వేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై మల్లికార్జున సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

RNI APTEL : 2023/88704

## మా హోటల్, మా ధరలు, మా ఇష్టం? మీకేంటి కష్టం?




ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూన్ 7)ప్రసిద్ధి ప్రఖ్యాతిగాంచిన భద్రాచలంలో కొన్ని హోటల్ యాజమాన్యాలు అధిక అధిక రేట్లతో భక్తులను దోపిడి చేస్తున్న వైనం... పట్టించుకోని అధికారులు..భద్రాచలం విచ్చేసే భక్తులను వెజిటేరియన్ హోటళ్ల పేరుతో అధిక రేట్లతో దోపిడి... అధికారుల పర్యవేక్షణ లోపం...ఇద్దరు వ్యక్తులు టిఫిన్ చేస్తే మూడు నుంచి నాలుగు వందల రూపాయలు అవుతున్న బిల్లు.... ఇదెక్కడ విచిత్రము అర్థం కాని పరిస్థితి...ఫుల్ మీల్స్ 150 నుంచి, స్పెషల్ మీల్స్ 250 దాకా అమ్ముతున్న సరైన క్వాలిటీ క్వాంటిటీ పెడుతున్నారా ఇంత అధిక రేట్లు ఏజెన్సీ ప్రాంతంలో ఏ విధంగా సాధ్యమనే అంశంపై స్పష్టత లేని సంబంధిత అధికారులు ఇప్పటికే అధిక ధరలను దూరం నుంచి భక్తులు, స్థానికంగా ఉన్న జనాలు లబోదిబోమంటుంటే భద్రాచలం చందమామ హోటల్లో టోటల్ బిల్లు పై నిబంధనలకు వ్యతిరేకంగా 10% బహిరంగంగా వసూలు చేస్తున్న వైనం? సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు అర్థం కాని పరిస్థితి? వాటర్ బాటిల్స్ సైతం 25 రూపాయలు ఎక్కడా లేనివిధంగా ఇక్కడ..ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రాచలంలో కొన్ని హోటల్స్ లో వసూలు చేస్తున్న అధిక రేట్లు, మరియు ఎక్స్ట్రా అమౌంట్ పై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కోరుకుంటున్నారు....




### యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు

## నార్పల వ్యవసాయ అధికారి

నార్పల, : మండలంలోని ఎరువుల విక్రయాలన్నీ ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతాయని నార్పల మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఏపీ అగ్రికల్చర్ ఇన్పుట్ మేనేజ్మెంట్ సిస్టం" యాప్ ద్వారా మాత్రమే యూరియా,డీఏపీ మరియు ఇతర ఎరువుల అమ్మకాలు జరపాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తమ ఆధార్ కార్డు,నమోదు చేసుకున్న మొబైల్ నంబరును తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు.యాప్‌లో రైతు వివరాలను పూర్తిగా ధృవీకరించిన తర్వాతే ఎరువులను అందజేస్తారని పేర్కొన్నారు.మండలంలోని ఎరువుల డీలర్లందరూ విధిగా "ఏపీఏఐఎంఎస్" యాప్‌ను ఉపయోగించి మాత్రమే వ్యాపారం నిర్వహించాలని ఆదేశించారు.నిబంధనలకు విరుద్ధంగా యాప్‌లో నమోదు చేయకుండా విక్రయాలు జరిపినా,తప్పుడు సమాచారం నమోదు చేసినా ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం లైసెన్సుల రద్దుతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని డీలర్లను హెచ్చరించారు.రైతులకు సకాలంలో,పారదర్శకంగా ఎరువులు అందించేందుకు వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తుందని,రైతులు,డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు సహకరించాలని ఆయన కోరారు.

## వెల్లటూరు గ్రామంలో
## అక్కిరెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం





చిన్నంబావి జూన్ 07(వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెల్లటూరు గ్రామంలో స్వర్గీయ అక్కిరెడ్డి--నరసమ్మ దంపతుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు.కార్యక్రమం ప్రారంభంలో కుటుంబ పెద్దల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పూర్వీకుల సేవలను, కుటుంబ విలువలను స్మరించుకుంటూ మాట్లాడారు. తరతరాలుగా కుటుంబ ఐక్యత, పరస్పర సహకారం, ప్రేమాభిమానాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిన్నారులు, యువత కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కుటుంబ సభ్యులు పరస్పరం పరిచయాలు చేసుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది.కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. ఇలాంటి కుటుంబ సమ్మేళనాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని సభ్యులు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఆర్. వెంకట్రామ్ రెడ్డి, మధు భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జగ్గారి శ్రీధర్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, జగ్గారి శ్రీనాథ్ రెడ్డి, ఏ. పురంధర్ రెడ్డి, ఏ. శివానంద రెడ్డి, కే. వెంకట కృష్ణారెడ్డి, కే. మహేశ్వర్ రెడ్డి, పి. శేషి రెడ్డి, కే. బాలస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


### పొలాల్లో మట్టితోవ్వకాలు చేపట్టాలంటే
### ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అని విషయంపై
## అవగాహన లేదని విమర్శలు వినిపిస్తున్నాయి



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జూన్ 7 ఏలూరు జిల్లా చింతలపూడి .కామవరపుకోట .లింగాపాలెం మండలంలో రైతులకు తమ పంట పొలాల్లో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అనే విషయంపై సరైన అవగాహన లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవగాహన లోపం కారణంగా అనేక చోట్ల నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.వ్యవసాయ భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు అవసరమనే విషయం చాలా మంది రైతులకు తెలియడం లేదని తెలుస్తోంది. దీంతో కొందరు రైతులు అనుమతులు తీసుకోకుండానే తమ పొలాల్లో మట్టి తవ్వకాలు చేపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.రైతులకు ఈ విషయంలో గ్రామ రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పంట పొలాల నుంచి మట్టిని తరలించడం, భూమి స్వరూపంలో మార్పులు చేయడం వంటి చర్యలు నిబంధనల ప్రకారమే జరగాలని అధికారులు చెబుతున్నప్పటికీ, ఆ సమాచారం క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిగా చేరడం లేదని అంటున్నారు.అవగాహన లేకపోవడం వల్ల రైతులు తెలియకుండానే నిబంధనలను ఉల్లంఘించే పరిస్థితి ఏర్పడుతోందని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.రైతులకు ప్రభుత్వ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టడం సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీఐ యాక్టివిస్ట్ కోట్లపల్లి బాబా సలహాలతో అంకుసపూర్ గ్రామపంచాయతీలో ఆర్టీఐ అస్త్రం..!

### ఎనిమిదేళ్ల లెక్కలన్నీ బయటపెట్టాలంటూ 101 ప్రశ్నలతో దరఖాస్తు -- ప్రతి రూపాయి ఖర్చు, ప్రతి పని ఫైలు, ప్రతి బ్యాంకు లావాదేవీపై పూర్తి వివరాలు కోరిన పెరుగు రామకృష్ణ



కాగజ్ నగర్ మండలం అంకుసాపూర్ జున్ 0కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండల అంకుసపూర్ గ్రామపంచాయతీలో సమాచార హక్కు చట్టం కింద దాఖలైన భారీ దరఖాస్తు ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆర్టీఐ యాక్టివిస్ట్ కోట్లపల్లి బాబా సలహాలతో గ్రామానికి చెందిన పెరుగు రామకృష్ణ గ్రామపంచాయతీ కార్యదర్శికి ఏకంగా 101 అంశాలపై సమగ్ర సమాచార హక్కు దరఖాస్తు సమర్పించడం సంచలనంగా మారింది.2018 నుండి 2026 వరకు గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ప్రతి ఆర్థిక, పరిపాలనా, అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, ధృవీకరించిన జిరాక్స్ కాపీలతో సహా అందించాలని దరఖాస్తులో కోరారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థిక సంఘాలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు ఇతర శాఖల ద్వారా గ్రామపంచాయతీకి వచ్చిన నిధుల పూర్తి వివరాలు, వాటి విడుదల ఉత్తర్వులు, ఖర్చు వివరాలు, వినియోగ ధృవీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతాల లావాదేవీలు, ఆడిట్ నివేదికలు, గ్రామసభ తీర్మానాలు, సమావేశాల మినిట్స్ బుక్‌లు, పన్నుల వసూళ్లు వంటి అనేక కీలక అంశాలపై సమాచారం కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది.అంతేకాకుండా గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బోర్‌వెల్లు, వాటర్ ట్యాంకులు, వీధి దీపాలు, హరితహారం కార్యక్రమాలు, పరిశుభ్రత పనులు, శ్మశానవాటిక అభివృద్ధి పనులు, కమ్యూనిటీ హాళ్లు, విద్యుత్ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంచనాలు, పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతులు, కొలత పుస్తకాలు, బిల్లులు, వోచర్లు, చెల్లింపు రికార్డులు, ఫోటోలు, పూర్తి ఫైళ్ల జిరాక్స్ కాపీలు ఇవ్వాలని దరఖాస్తులో స్పష్టం చేశారు.ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. మస్టర్ రోల్స్, కూలీల వివరాలు, పని దినాలు, చెల్లించిన వేతనాలు, తనిఖీ నివేదికలు, కొలత పుస్తకాలు, చెల్లింపు వివరాలు, సంబంధిత అన్ని రికార్డులను కోరారు. అలాగే గ్రామపంచాయతీకి చెందిన భూములు, స్థిరాస్తులు, అద్దె ఆదాయాలు, టెండర్లు, కాంట్రాక్టులు, కొనుగోళ్లు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలు, వాహనాల నిర్వహణ వ్యయాలు వంటి అంశాలపై కూడా పూర్తి సమాచారాన్ని డిమాండ్ చేశారు. దరఖాస్తులో చివరి అంశంగా సమాచార హక్కు చట్టం--2005 సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి గ్రామపంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన 17 రకాల సమాచారాన్ని కూడా ధృవీకరించిన జిరాక్స్ కాపీల రూపంలో అందించాలని కోరడం విశేషం. దీంతో అంకుసపూర్ గ్రామపంచాయతీ పరిపాలనకు సంబంధించిన ఎనిమిదేళ్ల రికార్డులు ప్రజల ముందుకు వచ్చే అవకాశం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.ఈ దరఖాస్తు ద్వారా గ్రామపంచాయతీలో జరిగిన ప్రతి ఆదాయం, ప్రతి ఖర్చు, ప్రతి అభివృద్ధి పని, ప్రతి ఒప్పందం, ప్రతి చెల్లింపు, ప్రతి బ్యాంకు లావాదేవీ, ప్రతి తీర్మానం, ప్రతి తనిఖీ వివరాలు వెలుగులోకి వస్తాయా అనే ఆసక్తి నెలకొంది. ఇప్పుడు గ్రామపంచాయతీ అధికారులు కోరిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తారా? లేక మరిన్ని అప్పీలు, విచారణలకు దారి తీస్తుందా? అన్నది స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.అంకుసపూర్ గ్రామపంచాయతీ చరిత్రలోనే అత్యంత విస్తృత స్థాయిలో దాఖలైన ఈ 101 అంశాల ఆర్టీఐ దరఖాస్తు ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చకు కేంద్రబిందువుగా మారింది.

# ఆర్టీఐ దరఖాస్తుకు స్పందన లేదంటూ తొలి అప్పీల్..!

### సమాచారం దాచిపెడుతున్నారా..? లేక అధికారుల నిర్లక్ష్యమా..?

### డీఆర్‌డీవో కార్యాలయ ప్రజా సమాచార అధికారిపై చర్యలు తీసుకోవాలంటూ అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు -- ఉచితంగా పూర్తి సమాచారం ఇవ్వాలని డిమాండ్



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా
సమాచార హక్కు చట్టం - 2005
(MGNREGS విభాగము)
సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఈ కార్యాలయ అధికారుల వివరములు

| క్రమ సంఖ్య | సమాచార హక్కుపరిధి హోదా | ఉద్యోగి పేరు | హోదా | చరవాణి సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | ప్రజా సమాచార అధికారి (P.I.O) | శ్రీ చంద్రశేఖర్ కొండాజి | పర్యవేక్షకులు | 9281483002 |
| 2 | సహాయ ప్రజా సమాచార అధికారి (A.P.I.O) | శ్రీ యం.ఎ. ఆమీర్ ఉస్మాని | అదనపు కార్యక్రమ అధికారి | 9281483029 |
| 3 | పునర్విచారణ అధికారి (APPELATE AUTHORITY) | శ్రీ బానోత్ దత్తారావు | జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి | 9281483001 |

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జున్ 07 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలుపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిధిలోని డీఆర్‌డీవో కార్యాలయానికి సమర్పించిన ఆర్టీఐ దరఖాస్తుపై గడువులోగా సమాచారం అందకపోవడంతో దరఖాస్తుదారు అప్పిలేట్ అధికారిని ఆశ్రయించారు. సమాచార హక్కు చట్టం--2005 సెక్షన్ 19(1) ప్రకారం తొలి అప్పీల్ దాఖలు చేస్తూ సంబంధిత ప్రజా సమాచార అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.దరఖాస్తుదారు తెలిపిన వివరాల ప్రకారం, 2026 ఏప్రిల్ 13న డీఆర్‌డీవో కార్యాలయంలోని ప్రజా సమాచార అధికారికి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు సమర్పించారు. అయితే చట్టబద్ధమైన గడువు ముగిసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదని అప్పీల్‌లో పేర్కొన్నారు. దీంతో సమాచారాన్ని ఆలస్యం చేసిన అధికారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తాను కోరిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందించాలని విజ్ఞప్తి చేశారు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(2) ప్రకారం ప్రభుత్వ శాఖలు వీలైనంత ఎక్కువ సమాచారాన్ని స్వచ్ఛందంగా ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత ఉందని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తుదారులకు అవసరమైన సహకారం అందించాల్సి ఉంటుందని అప్పీల్‌లో ప్రస్తావించారు. అలాగే సెక్షన్ 7(6) ప్రకారం గడువులోగా సమాచారం ఇవ్వని పక్షంలో సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా తాను కోరిన సమాచారాన్ని తెలుగు భాషలో, అంశాల వారీగా అందించాలని కోరారు. సమాచారం ఇవ్వడంలో జాప్యం చేసిన ప్రజా సమాచార అధికారిపై తీసుకున్న చర్యల నివేదికను కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ చర్యలు తీసుకోకపోతే, సంబంధిత నిర్ణయాలకు కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు.అప్పీల్‌లో మరో కీలక అంశంగా, సమాచార హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘించిన అధికారులపై జరిమానా విధించే అంశాన్ని ప్రస్తావించారు. సంబంధిత ప్రజా సమాచార అధికారి నిర్లక్ష్యంపై విచారణ జరిపి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విచారణ సందర్భంగా సంబంధిత అధికారి వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఈ అప్పీల్ నేపథ్యంలో డీఆర్‌డీవో కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన వస్తుందనే అంశం ఆసక్తికరంగా మారింది. సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం ఎంతవరకు పాటించబడుతున్నాయనే అంశంపై ఈ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల హక్కుల సాధనకై ఐక్య పోరాటం చేద్దాం

### సిహెచ్ అవిలయ్య



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు

జవహర్ నగర్ కీసర సర్కిల్ జూన్ 7 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ మహనీయులకు భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 97వ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు. సిహెచ్ అవిలయ్య హాజరై అంబేద్కర్ మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు కొందరు వాడు కాదు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీలు ఏకం కావాలి, ఐక్య పోరాటాలు చేయాలి .అంతేకాకుండా చదువు సంపద సామాజిక అభివృద్ధి కోసం పోరాడుతున్న భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉచిత వైద్యం ఉపాధి అవకాశాలు కోసం , ప్రైవేట్ యాజమాన్య సంస్థలలో రిజర్వేషన్ల ప్రక్రియ ద్వారానే సామాజిక న్యాయం సిద్ధిస్తుందన్న నమ్మకం ఉంది అన్నారు,చరిత్ర తెలియనివాడు చరిత్రను సృష్టించలేడు, మన ముత్తాతలు తాతలు తండ్రులు పడిన



శ్రమ ఫలితాలను మనం గుర్తు తెచ్చుకుందాం, ఎందరో మహనీయులు పడిన శ్రమ, పోరాట ఫలితమే నేడు హక్కులు ఆత్మగౌరవంతో తెల్లని వస్త్రాలను ధరించి , వందల కోట్లు సంపాదిస్తు, రాజ్యాంగ రీత్యా పదవులు ఉద్యోగం చేస్తున్నా వారందరికీ కృతజ్ఞతలు, మనం ఈ విధంగా ఉండడానికి కొంతమంది మహనీయుల పోరాట ఫలితం , గౌతమ బుద్ధుని సామ్యవాదం, జ్యోతిరావు పూలే అక్షరాయుధం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలం నుండి జాలువారిన రాజ్యాంగం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వికలాంగుల అభివృద్ధి ఆత్మగౌరవం దక్కింది, మహిళా ఆత్మ గౌరవం దక్కింది,, కానీ ఈరోజు మన పరిస్థితి ఏమిటి ?. సౌకర్యాలు రాగానే మూలాలను మరిచిపోతున్నాం,! కుర్చీ రాగానే; ఆ కుర్చీని ప్రసాదించిన మహనీయులను విస్మరిస్తున్నాం! కృతజ్ఞతలు లేని సమాజం ఎక్కువ కాలం స్వేచ్ఛగా ఉండదు, అందుకనే అగ్రవర్ణాలు అహంకార ధోరణితో మళ్ళీ కార్మిక కొత్త చట్టాలతో బానిసత్వం లోకి నెట్టుతున్నారు . మళ్లీ బానిసత్వం రాబోతుంది. ఎందరో మహానుభావులు త్యాగం చేస్తేనే నేడు మనం వారికి కృతజ్ఞత కలిగి ఉన్నాము,హక్కులను కాపాడుకుంటూనే సామాజిక బాధ్యతలను గుర్తించుకుందాం, ఉద్యోగం, వ్యాపారం, కేవలం మీ కుటుంబం కోసమే కాదు. మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన సమాజం కోసం మన అందరం కృతజ్ఞత కలిగి ఉందాం అని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు కోరారు, ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కొయ్యడ వెంకటేష్, బాబు జగ్జీవన్ రావు కమిటీ అధ్యక్షులు గడిపే సునీల్, కార్యవర్గం గడ్డం గిరి, నరేందర్, అరుణ్, ఆంజనేయులు ,మహేష్, కార్మికులు,కొయ్యడ అయిలయ్య,రాములు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

